# 10 వ తరగతి
# తెలుగు ప్రథమ భాష (08)

## ఉపాధ్యాయులకు/paper-settersకు సూచనలు

(1) కృత్యపత్రికను 80 గరిష్ట మార్కులకు తయారు చేయవలెను.

(2) ఇందులో పరిచిత గద్యభాగమునకు 16 మార్కులు, అపరిచిత గద్యభాగమునకు 4 మార్కులు, పద్యభాగమునకు 16 మార్కులు, ఉపవాచకమునకు 4 మార్కులు, వ్యాకరణమునకు 10 మార్కులు, లేఖన కౌశల్యమునకు 30 మార్కులు కేటాయించబడినవి.

## పరిచిత గద్యభాగము

(3) ఇందు రెండు గద్యములను పాఠ్యపుస్తకము నుండి ఇవ్వవలెను. ఒక్కొక్క గద్యము 130 నుండి 150 పదములు కలిగి యుండవలెను. ఒక్కొక్క గద్యమునకు 8 మార్కుల చొప్పున రెండింటికి 16 మార్కులు ఉండును.

(4) గద్యమునకు ముందు తప్పనిసరిగా ఒక కృత్యమును (అ) ఇవ్వవలెను. ఇది నాలుగు అంశములతో ఉండవలెను. వీటిలో, ఇవ్వవలసినవి:–

(A) ఎవరు ఎవరితో పలికిరి.

(B) తప్పు/ఒప్పులను గుర్తించి రాయుట.

(C) ఖాళీలను పూరించుట.

(D) కుండలీకరణములలో పదములను ఇచ్చి ఖాళీలను పూరించుట.

(E) వాక్యాలను సరైన కాలక్రమములో అమర్చి రాయుట.

(F) సరైన సమాధానమును గుర్తించి రాయుట.

(G) అల్లిక (Web) ఆధారంగా అంశములను వివరించుట.

(5) గద్యము తరువాత (ఇ) ఒక కృత్యము వచ్చును. A నుండి G వరకు ఇచ్చిన వాటిలో (అ) కృత్యములోనివి కాకుండా వేరే కృత్యములు ఇవ్వవచ్చును.

(6) (ఉ) కృత్యముగా ఏదేని ఒక వ్యాకరణాంశమును రెండు మార్కులకు రెండు అంశములను లేదా శబ్దసంపత్తికి సంబంధించినవి నాలుగు అంశాలుగాని ఇవ్వవలెను.

వీటిలో ఇవ్వవలసినవి:

(A) భాషాభాగములు గుర్తించుట.

(B) సొంతవాక్యాలు.

(C) వ్యతిరేకార్థకములు రాయుట.

(D) గుర్తింపబడిన ప్రత్యయాలు ఏ విభక్తులకు చెందినవో రాయటం.

(E) సమానార్థకములను రాయటం.

(7) (ఋ) కృత్యము గద్యము ఆధారముగా స్వీయవ్యక్తీకరణగా అడిగిన విషయాన్ని విద్యార్థులు తమ సొంతమాటలలో తెలియజేయవలెను. ఇది 8–10 వాక్యములు ఉండవలెను.

## అపరిచిత గద్యభాగము

(8) ఇందు ఒక అపరిచిత గద్యభాగము ఇవ్వవలెను. ఇందు 80–100 పదములు గల గద్యమును ఇవ్వవచ్చును. ఇందుకు 4 మార్కులు ఇవ్వబడినవి. పరిచిత గద్యభాగములో 4 (అ)గా ఇవ్వబడిన దానిలో A నుండి G వరకు గల అంశాలలో ఏదేని ఒకటి 2 మార్కులకు గద్యముకన్న ముందుగా ఇవ్వవలెను.

(9) అపరిచిత గద్యము తరువాత 2 మార్కులకు స్వీయవ్యక్తీకరణగా అడిగిన విషయాన్ని విద్యార్థులు తమ సొంత మాటలలో తెలియజేయవలెను. ఇది 8–10 వాక్యాల్లో ఉండవలెను.

## పద్యభాగము

(10) ఇందులో సుమారు 2 లేక 3 పద్యాలను ఒక కృత్యముగా, 8 మార్కుల చొప్పున రెండు కృత్యములకు 16 మార్కులు ఉండును.

(11) పద్యములకు ముందు తప్పనిసరిగా ఒక కృత్యమును ఇవ్వవలెను. ఇది నాలుగు అంశములతో ఉండవలెను. పరిచిత గద్యభాగములో 4వ అంశములో వచ్చిన A నుండి G వరకు గల అంశాలలో ఏదేని ఒక దానిని ఇవ్వవలెను.

(12) పద్యము తరువాత ఒక కృత్యము (ఇ) వచ్చును. A నుండి G వరకు ఇచ్చిన వాటిలోనివి (అ) కాకుండా వేరే కృత్యములు ఇవ్వవచ్చును.

(13) (ఉ) కృత్యముగా ఏదేని ఒక వ్యాకరణాంశము రెండు మార్కులకు 2 అంశాలు మాత్రమే ఇవ్వవలెను.

వీటిలో ఇవ్వవలసినవి:

(A) వ్యతరేకార్థకములు,

(B) ప్రకృతివికృతులు,

(C) సొంతవాక్యాలు,

(D) సమానార్థకములు

(14) (ఋ) కృత్యము పద్యమాధారముగా స్వీయవ్యక్తీకరణముగా అడిగిన విషయాన్ని విద్యార్థులు తమ సొంత మాటలలో తెలియజేయడం. ఇది కనీసం 8–10 వాక్యాలు ఉండవలెను.

## ఉపవాచకం

(15) ఏదైనా ఒక గద్యమును ఉపవాచకము నందలి పాఠముల నుండి తీసుకొనవచ్చును. ఇందు 80 నుండి 120 పదములు ఉండవలెను. ఇందుకు నాలుగు మార్కులు కేటాయించబడినవి.

(16) గద్యమునకు ముందు తప్పనిసరిగా ఒక కృత్యమును ఇవ్వవలెను. ఇది నాలుగు అంశములతో ఉండవలెను. వీటిలో ఇవ్వవలసినవి. 4 (అ)లో A నుండి G లో ఏదేని ఒకటి ఇవ్వవచ్చును.

(17) గద్యము తరువాత స్వీయ వ్యక్తీకరణగా అడిగిన విషయాన్ని విద్యార్థులు తమ సొంత మాటలలో తెలియజేయవలెను. ఇది 8-10 వాక్యాలలో ఉండవలెను.

గమనిక: I, II, III విభాగములలో దేనికది వేరుగా ప్రశ్నలు రావలెను. వచ్చిన కృత్యములు పునరావృత్తం కాకూడదు.

## వ్యాకరణము

(18) వ్యాకరణమునకు మొత్తము 10 మార్కులు కేటాయించబడినవి. పాఠ్యపుస్తకమునందలి పద్య, గద్యముల నుండి వ్యాకరణాంశములు అడుగవలెను. ఇందు ఐదు రకముల కృత్యములుండును.

(A) ఏవేని రెండు సామాన్య/సంయుక్త వాక్యములుగా గుర్తించి రాయుట.

(B) ఏవేని రెండు పదములను విడదీసి, సంధి పేరు రాయుట.

(C) ఏవేని రెండు పదములకు విగ్రహవాక్యము రాసి, సమాసనామము పేర్కొనుట.

(D) ఇవ్వబడిన వృత్త పద్యపాదాన్ని గణవిభజన చేసి, యతి స్థానమును గుర్తించి ఏ పద్యపాదమునకు చెందినదో రాయుట. (లేదా) ఇవ్వబడిన ఉపజాతి పద్య లక్షణాలను రాయుట.

(E) ఇవ్వబడిన ఏదేని అర్థాలంకారమును గుర్తించుట. (లేదా) ఇవ్వబడిన శబ్దాలంకార లక్షణాలు రాయుట.

## లేఖన నైపుణ్యము

(19) అనధికార (లేదా) అధికార లేఖ రాయుట.

(20) ఇవ్వబడిన అంశాల ఆధారముగా కథను రాసి, నీతిని తెలుపుట.

(21) ఇవ్వబడిన అంశముల ఆధారముగా నివేదిక రాయుట.

(22) ఇవ్వబడిన రెండు సామెతలలో ఒకదానిని 100 నుండి 120 పదములలో వివరించుట.

(23) ఇవ్వబడిన గద్యమును చదివి, 5 ప్రశ్నలను తయారు చేయుట.

(24) ఇచ్చిన అంశాల ఆధారంగా 100 నుండి 120 పదాలలో వ్యాసము రాయుట.

(25) (1) సామెత

(2) అపరిచిత గద్యము-5 ప్రశ్నలు తయారు చేయుట.

(3) అంశాల ఆధారంగా వ్యాసము.

(4) సంక్షిప్తీకరణము.

(5) అంశాల ఆధారంగా ఉపన్యాసము.

పై 5 కృత్యములను విద్యార్థులకు నేర్పవలెను. కాని కృత్యపత్రిక యందు ఏవేని 3 కృత్యములను మాత్రమే Board paperలో ఇవ్వవలెను.

# 10వ తరగతి తెలుగు ప్రథమ భాష/ద్వితీయ-తృతీయ భాష/సంయుక్త భాష కృత్యపత్రిక మరియు నమూనా ఉత్తరపత్రికను తయారు చేయు ఉపాధ్యాయులు/paper-setters కింది జాగ్రత్తలను పాటించవలెను:

(1) కృత్యపత్రిక స్వరూపము (Format of Activitysheet)ను చూడవలెను.
(2) కృత్యపత్రికకు అవసరమైన బ్లూప్రింట్ తయారుచేసికొనవలెను.
(3) పాఠ్యపుస్తకము మరియు ఉపాధ్యాయ 'కరదీపిక'లను పరిశీలించవలెను.
(4) కృత్యపత్రిక స్వరూపమును వేర్వేరు కోణాల్లో సంశ్లేషించవలయును.
(5) గద్యము/పద్యములను బాగా చదివి, అందులో వచ్చు సరియైన కృత్యములనివ్వవలయును.
(6) కృత్యపత్రికకు అవసరమైన చిత్తుకాగితపు పనిని (Rough work) తయారు చేసికొనవలెను.
(7) కృత్యములను గైడ్ల నుంచి ఇవ్వరాదు.
(8) గద్య/పద్యభాగములు పాఠ్యపుస్తకం నుంచే ఇవ్వవలయును. అవి పూర్తి ఉద్దేశ్యం కలిగి ఉండవలెను.
(9) గద్య/పద్యభాగములు విద్యార్థి చదువుటకు అనుకూలంగా తగినంతగానే వుండవలెను.
(10) అపరిచిత గద్యములకు వార్తాపత్రికలు, మ్యాగజైన్లు, పిల్లల సాహిత్యమునకు సంబంధించిన పుస్తకములు మొదలగు వాటిని ఆధారంగా తీసుకొనవలయును.
(11) గద్యము/పద్యములు లింగ, జాతి, మత, భాషాభేదములను ఉద్దేశించినట్లుగా వుండరాదు.
(12) గద్యము/పద్యములు ఏ రాజకీయ పార్టీకి సంబంధించనవై వుండరాదు.
(13) పద్య/గద్యములు 10 జాతీయ లక్ష్యములలో ఏదైనా ఒక విలువను కలిగి యుండవలెను.
(14) కృత్యపత్రికను తయారుచేయునపుడు విద్యార్థి అనుభవమును కూడా దృష్టిలో ఉంచుకొనవలెను.
(15) కృత్యము సరియైన పదములను కలిగి యుండి, సాధ్యమైనంత వరకు జవాబులో వచ్చు పదములను గ్రహించరాదు.
(16) వ్యాకరణమునందు అక్షరములు/పదములు తప్పులు లేకుండా వుండునట్లు సరిచూచుకొనవలెను.
(17) ఒకే క్రియ పునరావృతం కాకుండా జాగ్రత్త వహించవలెను.
(18) వ్యాకరణ చిహ్నములను సరిగా అవసరమైనచోట్ల ఉపయోగించవలెను.
(19) ఇచ్చిన కృత్యము వలన విద్యార్థికి కలుగు శ్రమను పసిగట్టుట.
(20) సంక్షిప్త పదాలను (Abbreviations) వాడరాదు.
(21) మార్కులను నిర్ణయించుట మరియు విభజించుట.
(22) విద్యార్థి కృత్యపత్రికను రాయుటకు అవసరమైన సమయమును కేటాయించుట.
(23) కృత్యము ఇచ్చేముందు విద్యార్థి దానికి రాయు జవాబును గూర్చి ఆలోచించుట.
(24) ఇచ్చిన కృత్యములు వేరే వాటిని పోలియున్నవా? లేవా? సరిచూచుట.
(25) వ్యాకరణంలో కృత్యములు పునరావృతం కాకుండా చూచుట.
(26) కృత్యములకు వాటి జవాబులు సరిగా యున్నవా? లేవా? సరి చూచుట.
(27) మొత్తము మార్కులను సరిచూచుట.
(28) ఉత్తర పత్రికయందు పూర్తి జవాబులను ఇయ్యరాదు.
(29) కృత్యములకు జవాబులను సరియైన క్రమంలో రాయవలెను.
(30) స్వీయస్పందన/స్వీయవ్యక్తీకరణలో సరియైన జవాబును పద్య/గద్యములందు ఇయ్యరాదు.
(31) కృత్యములు పద్య/గద్యమునందలి జవాబులను కాకుండా వేరే ఏవైనా జవాబులను కల్గియున్నవా? పరిశీలించవలయును.
(32) కృత్యపత్రిక కృత్యములకు అనుకూలంగా ప్రత్యేకతను కలిగి యుండునట్లు చూడవలెను.